ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు          తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 236          సోమవారం 07 సెప్టెంబర్ 2026 పేజీలు 8   వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



# అడగడానికి ఏం లేదు..
# చంద్రబాబు చేసేశారు!

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)

ఇదేదో సినిమా డైలాగు కాదు. నిజమే!. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పలు కీలక సమస్యలకు సీఎం చంద్రబాబు పరిష్కారం చూపించారు.ఇదేదో సినిమా డైలాగు కాదు. నిజమే!. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పలు కీలక సమస్యలకు సీఎం చంద్రబాబు పరిష్కారం చూపించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే-రివిజన్ కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు.గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందుల ను సీఎం వారికి వివరించారు. రాష్ట్ర ఆదాయ-వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1-7-2024, 1-1-2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు. ▶2లో

## 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా.. వాళ్లంతా బయటకొచ్చారు ప్రధాని మోదీ

'దిమాగీ నక్సల్' అనే హోమియోపతి మాత్రతో విమర్శకుల అసలు రంగు బయటపడిందన్న మోదీ
గత ప్రభుత్వాల హయాంలోని వైఫల్యాలను విద్యార్థులకు వివరించిన ప్రధాని
2008 ఆర్థిక సంక్షోభం ఎదుర్కోవడంలో నాటి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
కరోనా, యుద్ధం వంటి సంక్షోభాలను తన ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని వెల్లడి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 06)

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విపక్ష నేతలపై మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. తాను గతంలో ప్రయోగించిన 'దిమాగీ నక్సల్' పదాన్ని పునరుద్ఘాటిస్తూ, అది ఒక హోమియోపతి మాత్రలా పనిచేసి విమర్శకుల అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. నిన్న ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, తన ప్రభుత్వ పాలనను, గత ప్రభుత్వాల పనితీరును పోల్చి చూపిస్తూ పదునైన విమర్శలు చేశారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఎర్రకోట నుంచి నేను చేసిన ప్రసంగం మీరు విని ఉండొచ్చు. నేను ఎర్రకోట నుంచి 'దిమాగీ నక్సల్' అనే ఒక హోమియోపతి పిల్ ఇచ్చాను. హోమియోపతి సూత్రాల ప్రకారం, చికిత్స ప్రారంభించినప్పుడు మొదట్లో వ్యాధి మరింత తీవ్రమవుతుంది. అదే హోమియోపతి స్వభావం" అని వివరించారు. "అదేవిధంగా, నేను 'దిమాగీ నక్సల్' పిల్ ఇవ్వగానే, దిమాగీ నక్సల్స్ ఒక్కొక్కరుగా ▶2లో

## కూటమిలో పవన్ కృష్ణ సారథ్యం.. అక్కడ కీ రోల్...!

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)

ఆంధ్రప్రదేశ్‌లో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలను ఉమ్మడిగా ముందుకు తీసుకురావడంలోను, భారీ విజయం దక్కించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలోనూ కీలక పాత్ర పోషించిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అత్యంత కీలక పాత్ర పోషించనున్నారన్నది కూటమిలో జరుగుతున్న చర్చ. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన 100% విజయభేరి ఇచ్చిన ఉత్సాహంతో, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నారు. ▶2లో



## సకాలంలో అందితేనే న్యాయం సార్థకం

### బ్రిక్స్ దేశాల సదస్సులో జస్టిస్ సూర్యకాంత్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 06)

దిల్లీ: భేదాభిప్రాయాన్ని ఆరోగ్యకరమైన రీతిలో వ్యక్తీకరించే సంస్కృతిని పెంపొందించాల్సిన అవసరాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శనివారం నొక్కిచెప్పారు. బ్రిక్స్ దేశాల ప్రధాన న్యాయమూర్తుల వేదిక సమావేశంలో రెండో రోజు జరిగిన ప్రతినిధి బృందాల సదస్సులో ఆయన ప్రసంగిస్తూ... న్యాయాన్ని సమయానికి అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా తదితర సభ్యదేశాల న్యాయ వ్యవస్థల అధినేతలు పాల్గొన్నారు. బ్రెజిల్ సుప్రీం ఫెడరల్ కోర్టు అధ్యక్షుడు లూయిజ్ ఎడ్సన్ ఫషిన్ వర్చువల్ పద్ధతిలో సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. రష్యన్ ఫెడరేషన్‌కు చెందిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఐగోర్ క్రాస్నోవ్, చైనా ప్రధాన న్యాయమూర్తి జాంగ్ జున్, ఈజిప్టు సుప్రీం రాజ్యాంగ కోర్టు ▶2లో



## వెలిగొండ ఫీడర్ కెనాల్‌లో యువకుల గల్లంతుపై మంత్రుల ఆరా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)

మార్కాపురం అర్బన్: మార్కాపురం జిల్లా వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్‌లో ఇద్దరు యువకుల గల్లంతుపై మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. కటకాని పల్లెకు చెందిన ఇద్దరు యువకులు గల్లంతుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు విస్తృతం చేయాలని ఆదేశించారు. ఫీడర్ కెనాల్‌లో నీరు వేగంగా వస్తుంది కాబట్టి, ఎవరూ కూడా నీళ్లలో దిగవద్దని తెలిపారు. నల్లమల సాగర్‌లో ఎగుడు దిగుడులు ఉండడంతో, ఎక్కడ ఎంత లోతు ఉంటుందో అంచనా వేయడం కష్టం కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫీడర్ కెనాల్, నల్లమల సాగర్ దగ్గర పోలీస్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**మంత్రి గొట్టిపాటి ఆరా**

వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్‌లో యువకులు గల్లంతుపై మంత్రి గొట్టిపాటి రవి ఆరా తీశారు. ఎస్పీ, అధికారులతో మాట్లాడారు. యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గత రెండు రోజుల నుంచి డ్రోన్‌ల ద్వారా గాలింపు చర్యలు చేపట్టినట్లు మంత్రికి అధికారులు తెలిపారు. ఫీడర్ కెనాల్ వెంట పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని ఎస్పీని మంత్రి కోరారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా చూడండి

ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 06)

విద్యార్థులెవరూ మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ కోరారు. వారు ఎక్కువసేపు మొబైల్ ఫోన్లతో గడపకుండా క్రీడలు, శారీరక



వ్యాయామాలు, ఇతర సృజనాత్మక కార్యకలాపాలవైపు దృష్టిసారించేలా చూడాలని సూచించారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ స్థాయిలో ఉత్తమ ▶2లో

## బొత్స ఫుల్ క్లారిటీతోనే ఉన్నారట!

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)

ఉత్తరాంధ్రా జిల్లాల వైసీపీ కీలక నాయకుడు, బీసీ వర్గంలో బలమైన నేత అయిన బొత్స సత్యనారాయణ రాజకీయ జీవితం నాలుగు దశాబ్దాలు పై దాటింది. ఆయన ఎన్నో కీలక పదవులు నిర్వహించారు. జస్ట్ మిస్ కానీ ముఖ్యమంత్రి కావాల్సిన వారు అని కూడా చెబుతారు. ఉమ్మడి ఏపీలో పీసీసీ చీఫ్ గా పనిచేసిన ఆయన విభజన ఏపీలో రాజకీయంగా నెగ్గాలంటే తగ్గాలని భావించి వైసీపీలో చేరారు. అలా తన బలాని పలుకుబడిని ఉత్తరాంధ్రా జిల్లాలలో కాపాడుకుంటూ 2019 నుంచి 2024 దాకా అయిదేళ్ల పాటు పూర్తి కాలం మంత్రిగా జగన్ కేబినెట్ లో పనిచేశారు. 2024 ఎన్నికల్లో ఓడిన వెంటనే ఆయనకు శాసనమండలిలో ▶2లో



## కూటమి రెండేళ్ల పాలన.. 4 ప్లస్సులు - 3 మైనస్సులు..!

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండున్నరేళ్లు (2024 జూన్ నుండి) పూర్తయింది. ఈ నేపథ్యంలో కూటమి పాలనపై ప్రజాభిప్రాయం ఎలా ఉందన్నది ఆసక్తికరం. అంతేకాదు.. భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలకు వచ్చే ఎన్నికల నాటికి ఏవిధంగా ముందుకు సాగాలన్న వ్యూహాలు వేసుకునేందుకు కూడా ప్రజల అభిప్రాయం కీలకంగా మారింది. ఈ రకంగా చూస్తే.. ప్రస్తుతం ప్రజల్లో కూటమిపై మిశ్రమ అభిప్రాయం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలు, రాజకీయ విశ్లేషణలు, వివిధ సర్వేల ప్రకారం ప్రజాభిప్రాయం 4 ప్లస్సులుగా, 3 మైనస్సులుగా సాగుతోందని చెబుతున్నారు. అనుకూల అంశాల విషయానికి వస్తే.. ▶2లో



## జగన్ స్థానిక ప్రచారం ?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)

స్థానిక సంస్థల ఎన్నికలను వైసీపీ ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా 2024 ఎన్నికల కంటే పెరిగిన తమ బలాన్ని చాటాలని అనుకుంటోంది. అంతే కాదు కూటమి రెండేళ్లకు పైగా సాగిన పాలనలో ప్రజా వ్యతిరేకత గణనీయంగా ఉందని వైసీపీ నమ్ముతోంది. దాంతో తమ పార్టీకి అనూహ్యమైన ఫలితాలు వస్తాయని కూడా ధీమా వ్యక్తం చేస్తోంది. అందుకే జగన్ కూడా మొత్తం 175 అసెంబ్లీ ఇంచార్జిలకు గట్టిగానే చెబుతున్నారు. ఎక్కడా ఏకగ్రీవాలు వద్దు అని కూడా స్పష్టం చేస్తున్నారు. వాతావరణం అనుకూలంగా ఉందని కూడా వారికి తెలియజేస్తూ సరైన వ్యూహాలతో అంతా కలిసి సమిష్టిగా పోరాడితే వైసీపీకి మంచి ఫలితాలు వస్తాయని కూడా అంటున్నారు.

సీట్ల సర్దుబాటు మీదనే :కూటమిలో మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు అనుకున్నంత ఈజీ కాదని వైసీపీ భావిస్తోంది. అంతే కాకుండా లోకల్ బాడీ ఎన్నికలు కాబట్టి దిగువ స్థాయిలో నాయకులు తమకు బలం ఉందనుకుంటే పార్టీని పక్కన పెట్టి మరీ రెబెల్స్ గా పోటీ చేయవచ్చు అని అంటున్నారు. అలా కూటమిలో పార్టీలకు పనిచేయాలని పై స్థాయిలో ఎంత చెప్పినా దిగువకు వచ్చేసరికి అది అనుకున్నంతగా ▶2లో

# అడగడానికి ఏం లేదు.. చంద్రబాబు చేసేశారు!

సంక్రాంతి పండగే! : ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు.దీనిలో భాగంగా 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింప చేయనున్నారు. ఇక ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది. అయినప్పటికీ.. చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. దీంతో ఆయన చెప్పడానికి ఏమీ లేకుండా.. ఉద్యోగులు అడగానికి కూడా లేకుండా చేసేసినట్టు అయింది.

# ‘దిమాగీ నక్సల్’ పిల్ ఇచ్చా.. వాళ్లంతా బయటకొచ్చారు: ప్రధాని మోదీ

బయటకు రావడం మొదలుపెట్టారు. ఈ వ్యాధిని ప్రోత్సహిస్తున్న వారి అసలు రంగును ఇప్పుడు ప్రజలు కూడా చూస్తున్నారు” అని అన్నారు.గతంలో దేశం ఎదుర్కొన్న సంక్షోభాలను నాటి ప్రభుత్వాలు ఎదుర్కొన్న తీరును ప్రధాని తీవ్రంగా విమర్శించారు. “నేను మీకు చాలా విషయాలు చెప్పాను. ‘ఇదేంటి? ఇది 140 కోట్ల మంది ప్రజలున్న దేశం. ఇది చాలా సులభం. మోదీ కొత్తగా ఏం చేశారు?’ అని కొందరు అనుకోవచ్చు. కానీ అది నిజంగా అంత సులభమా? నేను మిమ్మల్ని మరోసారి పాత రోజుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నాను” అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.

2013 నాటి కేదార్‌నాథ్ విపత్తును ప్రస్తావిస్తూ.. “అప్పుడు యావత్ ప్రభుత్వం కకావికలమైంది. ఏం చేయాలో, ఎలా స్పందించాలో వారికి తెలియలేదు” అని గుర్తుచేశారు.అదేవిధంగా 2008లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని కూడా అప్పటి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కోలేకపోయిందని విమర్శించారు. “2008లో బ్యాంకింగ్ సంక్షోభం వచ్చినప్పుడు, నాటి ప్రభుత్వం ఏళ్ల తరబడి ఆ సంక్షోభం చాటున దాక్కునే ప్రయత్నం చేసింది. దాన్ని ఎదుర్కొనే ధైర్యం కూడా వారికి లేదు. భారతదేశ మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ పతనం అంచుకు నెట్టబడింది” అని ఆయన పేర్కొన్నారు.

తన ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ, వాటిని ఎలా ధైర్యంగా ఎదుర్కొన్నారో మోదీ వివరించారు. “మొదట ప్రపంచాన్ని స్తంభింపజేసిన కోవిడ్-19 మహమ్మారి వచ్చింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైంది. వాణిజ్యం, సరఫరా గొలుసులు ఆయుధాలుగా మారాయి. పశ్చిమాసియాలో సంక్షోభం తలెత్తింది. ప్రతీసారి ‘ఇక భారత్ నిలబడదు’ అని అన్నారు.

నన్ను నా అతిపెద్ద ఆరాధకులు (విమర్శకులు) అయితే ‘ఇప్పుడు మోదీ చిక్కుకున్నాడు, పడిపోయాడు, ఇక అతన్ని అణిచివేస్తారు’ అని సంతోషించారు. కానీ, నా దేశ ప్రజల ఆశీర్వాదాలకు ఎంత శక్తి ఉందంటే, భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ప్రతి కోరిక నెరవేరడం లేదు” అని మోదీ వ్యాఖ్యానించారు.2013లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా మోదీ ఎస్ఆర్‌సీసీని సందర్శించారు. అప్పుడు విద్యార్థులను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు సోషల్ మీడియాలో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు ప్రధాని హోదాలో అదే వేదికపై నుంచి ప్రసంగించడం గమనార్హం.

# విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా చూడండి

ఉపాధ్యాయుల పురస్కారం పొందినవారితో తన నివాసంలో ఆయన ముచ్చటించారు. ఈ వీడియోను శనివారం విడుదల చేశారు. “విద్యార్థుల బాల్యాన్ని ఉపాధ్యాయులు కాపాడాలి. సహజంగా వారిలో ఉండే కుతూహలాన్ని ప్రోత్సహించాలి. తరగతి గదిలో నేర్చుకోవడాన్ని వారు బాగా ఆస్వాదించేలా వినూత్న మార్గాల్లో పనిచేయాలి. కేవలం విద్యాపరమైన ప్రతిభనే కాకుండా వారి ప్రవర్తన ఎలా ఉంటోంది, దైనందిన జీవనం ఏ రకంగా సాగుతోంది అనే విషయాలనూ టీచర్లు పట్టించుకోవాలి” అని ప్రధాని సూచించారు.

**పసితనాన్ని సజీవంగా ఉంచండి**

“పుస్తకాలు, పాఠ్యాంశాలకు మించి విద్యార్థుల జీవితాల్లోకి ఉపాధ్యాయులు వెళ్లాలి. వారిలో బాల్యాన్ని ఏమాత్రం చనిపోనివ్వొద్దు. పసితనాన్ని సజీవంగా ఉంచడమే ఉపాధ్యాయులు

## మొదటి పేజీ తరువాయి

వారికిచ్చే అతిపెద్ద బహుమతి. విద్యార్థులు ఎక్కువ సమయాన్ని మొబైల్ స్క్రీన్లు చూస్తూ గడిపేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. పిల్లలు ఇలా ఎంత సమయం ఉంటున్నారో తల్లిదండ్రులను అడిగి ఉపాధ్యాయులు తెలుసుకోవాలి. తరగతి గదులకే పరిమితం చేయకుండా బయటి ప్రపంచంతోనూ వారిని అనుసంధానం చేయాలి. ప్రపంచానికి అవసరమయ్యే నైపుణ్యాలు నేర్పాలి” అని మోదీ సూచించారు.

**పురస్కారాలు అందించిన రాష్ట్రపతి**

ఈ ఏడాది 82 మందికి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు లభించాయి. తోపుడుబండిపై తీసుకువెళ్లే సైన్స్ ప్రయోగశాలకు రూపకల్పన, పునర్వినియోగ వస్తువులతో నాలెడ్జ్‌పార్కు, మొక్కల అధ్యయనానికి క్యూఆర్ కోడ్ రూపకల్పన వంటి ఆవిష్కరణలు చేసినందుకు వీరిని ఎంపికచేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వీరికి పురస్కారాలు ప్రదానం చేశారు.

# కూటమిలో పవన్ కృష్ణ సారథ్యం.. అక్కడ కీ రోల్...!

ఈ నేపథ్యంలో జనసేన పార్టీ స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. స్థానిక సమరంలో పవన్ కళ్యాణ్ కీలకం కావడానికి ప్రధాన కారణాలు చాలానే ఉన్నాయి. స్థానిక ఎన్నికలకు ఆయువు పట్టు వంటి.. గ్రామీణ అభివృద్ధి - పంచాయతీ రాజ్ పోర్ట్‌ఫోలియోపై ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా ఉన్నారు. ఉపాధి హామీ నిధుల విడుదల, గ్రామాల్లో పనుల నిర్వహణ, ఇటివల నిర్వహించిన చారిత్రాత్మక గ్రామ సభలు ఆయనకు గ్రామీణ ఓటర్లలో, ముఖ్యంగా తటస్థులలో భారీ క్రేజ్‌ను తెచ్చిపెట్టాయి.

కూటమి సమన్వయం విషయానికి వస్తే.. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమిగా ఈ ఎన్నికల్లోనూ కలిసి పోటీ చేసే అవకాశం ఉంది. సీట్ల సర్దుబాటు, క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య సమన్వయం కుదర్చడంలో పవన్ కళ్యాణ్ నిర్ణయాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మహిళలు, యువత మద్దతును కూడ గట్టడంలోనూ కీలక రోల్ పోషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలుపై దృష్టి పెట్టడం, పవన్ కళ్యాణ్ క్లీన్ పాలిటిక్స్ ఇమేజ్ మహిళా, యువ ఓటర్లను జనసేన వైపు ఆకర్షిస్తున్నాయి.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మొదటి స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో, క్షేత్రస్థాయిలో పట్టు నిలుపుకోవడానికి పవన్ కళ్యాణ్ వ్యూహాలు ఇటు జనసేన పార్టీకి అటు కూటమికి దిక్సూచిలా మారనున్నాయి. మొత్తంగా గత సార్వత్రిక ఎన్నికల సమయంలో అనుకూలంగా మారిన ఆయన వ్యూహాలు ఇప్పుడు కూడా సానుకూలంగానే మారను న్నాయని అంటున్నారు. ఈ పరిణామం కూటమికి మరింత బలం చేకూరుస్తుందని అంటున్నారు.

# సకాలంలో అందితేనే న్యాయం సార్థకం

చీఫ్ జస్టిస్ బూలోస్ గాహ్మీ తదితరులు ఈ సమావేశంలో ప్రసంగించారు. ప్రపంచ దేశాల న్యాయ వ్యవస్థల మధ్య సహకారం పెంపొందించి, ప్రపంచ న్యాయ నాగరికత స్థాపన జరగాల్సిన అవసరం ఉందని చైనా ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. బ్రిక్స్ దేశాల ప్రధాన న్యాయమూర్తుల వేదిక సదస్సు రెండో రోజు మొత్తం నాలుగు సమావేశాలు జరిగాయి.

# జగన్ స్థానిక ప్రచారం ?

వర్కౌట్ కాకపోవచ్చు అని అంటున్నారు. మిత్రులకు ఎక్కువ సీట్లు ఇస్తే ఓట్ల బదిలీ జరగకపోగా రెబెల్స్ పెరుగుతారని అలాగని తక్కువ సీట్లే కూటమి ఐక్యంగా పోటీకి అవరోధంగా మారుతుందని కూడా వైసీపీలో చర్చ సాగుతోంది. ఏ విధంగా చూసినా 2024లో జరిగినంత కట్టుగా ఈసారి మూడు పార్టీల మధ్య ఓట్ల బదిలీ కానీ పోటీ కానీ జరిగే వీలు లేదన్నది వైసీపీ అంచనాగా ఉంది. దాంతో తమకు ఇక్కడే అడ్వాంటేజ్ ఉంటుందని కూడా లెక్క వేసుకుంటోంది.

జగన్ దిగితేనే :అయితే వైసీపీకి ఎన్ని అంచనాలు ఉన్నా ఎంతలా క్యాడర్ ని లీడర్ ని యాక్టివ్ చేసి రంగంలోకి దించినా జగన్ కూడా కీలక సమయంలో జనంలోకి రాకపోతే పార్టీకి అది ఇబ్బందిగా మారుతుందని అంటున్నారు. ఎందుకంటే మేయర్ జెడ్పీలు అన్నవి కీలకంగా ఉంటాయి. జిల్లా నగరాలలో ముఖ్య కేంద్రాల రాజకీయాలను ఇవి ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఇక్కడ ఎంతో కొంత సానుకూలత వైసీపీకి రావాలీ అంటే జగన్ ముఖ్యమైన చోట్ల అయినా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే బాగుంటుంది అన్న భావన అయితే పార్టీలో ఉంది. జగన్ మొత్తానికి మొత్తం తిరగకపోయినా కీలక జిల్లాలలో ముఖ్యమైన రీజియన్లలో సభలు పెడితే కనుక వైసీపీ విజయావకాశాలను విశేషంగా ప్రభావం చేస్తుందని విశ్లేషిస్తున్నారు.

నిజంగా వస్తారా :

అయితే జగన్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి నిజంగా వస్తారా అన్నది అయితే తెలియదనే అంటున్నారు. జగన్ 2021 ఎన్నికల్లో కూడా లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రచారం చేయలేదు, అయితే అప్పట్లో పార్టీ అధికారంలో ఉంది అన్ని బలాలూ అనుకూలించాయని అంటున్నారు. ఇపుడు అలా కాదని వైసీపీకి ఈ ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి అని కూడా చెబుతున్నారు. అందువల్ల జగన్ వస్తేనే బాగుంటుంది అన్నది పార్టీలో నేతల మాటగా ఉంది అని ప్రచారం సాగుతోంది. రెండేళ్ళకు పైగా సాగిన కూటమి పాలన మీద జగన్ చేసే విమర్శలు ఆయన ప్రసంగాలు అయితే జనంలోకి బాగా వెళ్తాయని అంటున్నారు. అలా వైసీపీకి అనుకూలత ఏర్పడుతుందని భావిస్తున్నారు. మరి జగన్ ప్రచారానికి వస్తారా రారా అన్నది అపుడే తేలుతుందని అంటున్నారు.

# బొత్స ఫుల్ క్లారిటీతోనే ఉన్నారట !

కేబినెట్ హోదాతో కూడా ప్రధాన ప్రతిపక్ష నాయకుడి పదవి దక్కింది. ఈ నేపథ్యంలో బొత్స సత్యనారాయణ రాజకీయం మీద పలు చర్చలు ఊహాగానాలు బయల్దేరాయి. ఆయన వైసీపీకి దూరం అవుతారని జనసేనలో చేరిపోతారని కూడా పెద్ద ఎత్తున పుకార్లుగా గాసిప్పులుగా షికారు చేశాయి. ఈ పుకార్లు ప్రచారం వెనుక సొంత పార్టీ వాళ్ళే ఉన్నారని తెలుస్తుంది.

వారసుల కోసమే :అయితే బొత్స సత్యనారాయణ తన రాజకీయ జీవితానికి విరామం ప్రకటించకుండా కొనసాగుతున్నారు అంటే వారసుల కోసమే అని అంటున్నారు. తన కుమారుడు కుమార్తెల భవిష్యత్తు రాజకీయానికి బాటలు వేయాలని ఆయన చూస్తున్నారు. ఈ క్రమంలో కుమార్తె అనూషను విజయనగరం జిల్లా పరిషత్తు చైర్మన్ గా బరిలోకి దింపుతున్నట్లుగా ప్రకటించారు. అలాగే 2029 ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గం చీపురుపల్లి నుంచి కుమారుడు సందీప్ ని పోటీ చేయించాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఆ మీదట తన రాజకీయం ఏమిటన్నది ఆలోచిస్తారని చెబుతున్నారు.

వైసీపీలోనే అంటూ :ఇక బొత్స విషయం చూసుకుంటే ఆయన వైసీపీ నుంచి దూరం కారని అంటున్నారు. జగన్ తో ఆయనకు మంచి రిలేషన్స్ ఉన్నాయని అంటున్నారు. జిల్లా మొత్తంలో తన వారికి అనుచరులకు ఇప్పటికి రెండు ఎన్నికల్లో టికెట్లు తెచ్చుకున్న ఆయన 2029లోనూ అదే విధంగా తన వారికి టికెట్లు తెచ్చుకుని మరోసారి జిల్లాలో వైసీపీని గెలిపించాలని చూస్తున్నారు అని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా పనిచేసిన బొత్స ఆ పార్టీని వీడడం ఇష్టం లేకపోయినా ఏపీలో కాంగ్రెస్ కకావికలు కావడంతోనే తప్పనిసరిగానే మారాల్సి వచ్చింది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇపుడు వైసీపీలో అంతా బాగున్న వేళ మరో పార్టీలో మారాల్సిన అవసరం ఏముందని అంటున్నారు. అందుకే బొత్స పార్టీ మార్పు మీద వస్తున్నవన్నీ ఊహాగానాలే గిట్టని వారు చేస్తున్న ప్రచారం అని అంటున్నారు.

అవసరమైతే అదే నిర్ణయం :ఇక వైసీపీ తరపున రాజకీయాలు చేస్తూ 2029 ఎన్నికలనే టార్గెట్ గా పెట్టుకున్నారని అంటున్నారు. రాజకీయంగా అప్పటికి అంతా సానుకూలం అవుతుందని వైసీపీకి విజయావకాశాలు ఉంటాయని కూడా బొత్స అనుచర వర్గం నమ్ముతోంది అని అంటున్నారు. అంతే తప్ప మరోసారి పార్టీ మారడం వంటివి చేయరని అంటున్నారు. అవసరం అయితే రాజకీయంగా విరామం తీసుకోవడానికి కూడా సిద్ధపడతారు అని అంటున్నారు. ఇప్పటికే కొంతవరకూ అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న ఆయన వారసుల కోసం వైసీపీలో తనకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చడం కోసమే రానున్న కాలంలో పనిచేస్తారు అని స్పష్టత ఇస్తున్నారు. మొత్తానికి చూస్తే బొత్స పార్టీ మార్పు అన్నది మాత్రం తప్పుడు ప్రచారంగా ఆయన అనుచరుల నుంచి వస్తున్న మాటగా ఉంది.

# కూటమి రెండేళ్ల పాలన.. 4 ప్లస్సులు - 3 మైనస్సులు..!

రాజధాని అమరావతి, పోలవరం పునరుద్ధరణ బాగానే పనిచేస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన రాజధాని అమరావతి పనులను వేగవంతం చేయడం, పోలవరం పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంపై ప్రజల్లో సానుకూలత వ్యక్తమవుతోంది.అలానే, సంక్షేమ పథకాలు, పెన్షన్ల పెంపు కూడా ప్రభుత్వానికి సానుకూలత తీసుకువచ్చాయి. సామాజిక పెన్షన్లను పెంచడం, వాటిని లబ్ధిదారులకు సకాలంలో అందజేయడం ప్రజల్లో మంచి నమ్మకాన్ని కలిగించింది. అదేసమయంలో గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలపై కూడా కొంత మేరకు సానుకూలంగానే వాతావరణం కనిపిస్తోంది. ‘తల్లికి వందనం’, ‘దీపం 2.0- వంటి పథకాలను దశలవారీగా ప్రారంభించడం మహిళా ఓటర్లలో సానుకూల ప్రభావం చూపుతోంది.అదేవిధంగా పెట్టుబడులు, ఉద్యోగాల వ్యవహారం కూడా సానుకూలతను పెంచింది. రాష్ట్రానికి టాటా టీసీఎస్, ఐబీఎం వంటి పెద్ద కంపెనీలను తీసుకురావడం, పరిశ్రమల పునరుద్ధరణ ద్వారా యువతకు ఉపాధి కల్పనపై భరోసా పెరిగింది.ఇక, మైనస్‌ల విషయానికి వస్తే.. హామీల అమలులో జాప్యం సర్కారుకు ఇబ్బందిగా మారింది. ‘సూపర్ సిక్స్’ లోని హామీలైన నిరుద్యోగ భృతి, మహిళలకు 1500 వంటివి వర్తించకపోవడంపై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉంది.అలానే, ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున అప్పులు చేస్తోందని, దీనివల్ల భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారుతుందనే ఆరోపణలను ప్రతిపక్షాలు గుప్పిస్తున్నాయి. ఇవి కూడా ప్రజల్లో చర్చకు వస్తున్నాయని సర్వేలు చెబుతున్నాయి. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై విమర్శలు చేసేవారిపై కేసులు పెట్టడం, ప్రతిపక్ష నాయకులను వేధించడం వంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని విమర్శకులు పేర్కొంటున్నారు.

# 42వ రోజుకు చేరిన ‘ఇంటింటికీ తెలుగుదేశం’.. 1.04 కోట్ల కుటుంబాల సందర్శన

**‘ఇంటింటికీ తెలుగుదేశం’ కార్యక్రమం 42వ రోజు పూర్తి**
**ఇప్పటివరకు 1.04 కోట్ల ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు**
**కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు వివరణ**
**అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరణ**
**కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని వెల్లడి**




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “ఇంటింటికీ తెలుగుదేశం -- 2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం” కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. 42వ రోజుకు చేరుకున్న ఈ కార్యక్రమం ద్వారా టీడీపీ శ్రేణులు ఇప్పటివరకు 1.04 కోట్ల కుటుంబాలను నేరుగా కలిశాయి. కేవలం ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 1,54,454 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో టీడీపీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను వివరిస్తున్నారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, పేద వర్గాలకు అందుతున్న సంక్షేమ ఫలాలను తెలియజేస్తున్నారు.ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి అభిప్రాయాలను కూడా టీడీపీ నేతలు ఓపిగ్గా అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పనితీరుపై ప్రత్యక్షంగా ప్రజా స్పందనను సేకరిస్తున్నారు. ప్రజల నుంచి వస్తున్న సూచనలు, సలహాలను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని, టీడీపీ శ్రేణులతో పాటు సాధారణ ప్రజలు కూడా భాగస్వాములవుతున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం మరింత విస్తృతంగా, విజయవంతంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నాయి.

# టీడీపీ నేత వసంత్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారా లోకేశ్

**ఇటీవల టీడీపీ నేత చెరుకూరి వసంత్ కుమార్ మృతి**
**చిత్తూరు జిల్లా పెద్దకాల్వ గ్రామంలో లోకేశ్ పర్యటన**
**వసంత్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు**
**పార్టీకి ఆయన సేవలను గుర్తు చేసుకున్న లోకేశ్**
**కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)**



రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ చిత్తూరు జిల్లాలో పర్యటించారు. ఇటీవల కన్నుమూసిన టీడీపీ సీనియర్ నేత చెరుకూరి వసంత్ కుమార్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. గంగాధర నెల్లూరు మండలం పెద్దకాల్వ గ్రామంలోని వసంత్ కుమార్ నివాసానికి వెళ్లిన లోకేశ్, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఈ సందర్భంగా వసంత్ కుమార్ చిత్రపటానికి లోకేశ్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీకి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన లోకేశ్, వారికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను, ఫొటోలను నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
07.09.26 సోమవారం

# వైసీపీలో టిడిపి సభ్యత్వ చిచ్చు



పెదఇర్లపాడు వైసీపీ గ్రామాధ్యక్షుడికి టిడిపి సభ్యత్వం
టిడిపి నాయకునికి వైసీపీ అధ్యక్ష పదవా..!
ప్రశ్నిస్తున్న వైసీపీ అసమ్మతి వర్గం
టిడిపి సభ్యత్వ విషయం నాకు తెలియదు
వైసీపీ గ్రామ అధ్యక్షులు
పోలీస్ స్టేషన్‌లో వైసీపీ అధ్యక్షుడు ఫిర్యాదు



Name :MALYADRI SURA
Voter No : XMH0267211
Membership No : 24648419
Relative Name : MALAKONDAIAH
H.NO : 9-171 | Gender : M | Age : 45
MemberShip Type : General
Already Registered
Change To LifeTime Membership







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 6)**

వైసీపీలోని వర్గపోరుకు టిడిపి సభ్యత్వం వేదికైంది...టిడిపి సభ్యత్వం ఉన్న నాయకునికి వైసీపీ గ్రామ అధ్యక్ష పదవి ఎలా ఇచ్చారంటూ వైసీపీలోని అసమ్మతి వర్గం ప్రశ్నిస్తుంది. వైసీపీ కోసం కష్టపడే నాయకులను వదిలేసి టీడీపీ సభ్యత్వం ఉన్న నాయకులకు వైసీపీలో పదవులు వస్తున్నాయని వైసీపీలోని మరో వర్గం విమర్శలు గుప్పిస్తుంది. టీడీపీ సభ్యత్వం ఉన్న నాయకుడిని గ్రామ అధ్యక్షుడిగా ఎలా నియమించారని వైసీపీ ఇన్‌ఛార్జి ను ప్రశ్నిస్తున్నారు. అంతే గాక ఆ గ్రామ అధ్యక్షుడి నియామకం పై అధిష్టానానికి కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే పీసీపల్లి మండలం పెదఇర్లపాడు గ్రామ పంచాయతీ వైసీపీ గ్రామ అధ్యక్షుడిగా సూరా మాల్యాద్రిని వైసీపీ పార్టీ నియమించింది. సూరా మాల్యాద్రి జడ్పీటిసి సభ్యులు లక్ష్మీకాంతం ఓకేరెడ్డి వర్గానికి చెందిన వారు. దద్దాల వ్యతిరేక వర్గానికి చెందిన ఆ గ్రామ వైసీపీ నాయకులు వైసీపీ గ్రామ అధ్యక్షుడి నియామకాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. అయితే టీడీపీ సభ్యత్వ జాబితాలో సూరా మాల్యాద్రికి 246-48-419 నెంబర్‌తో 2024 నుండి 2026 వరకు సభ్యత్వం కార్డు జారీ చేశారు. సూరా మాల్యాద్రి టీడీపీ సభ్యత్వ కార్డును వైసీపీ అసమ్మతి వర్గం డౌన్‌లోడ్ చేసి వైసీపీ అధిష్టానానికి పంపింది. టీడీపీ సభ్యత్వం ఉన్న నాయకునికి వైసీపీ గ్రామాధ్యక్ష పదవి ఇచ్చి పార్టీ కోసం కష్టపడే వారిని వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల విస్మరిస్తున్నారని ఆయన వ్యతిరేక వర్గం ఆరోపిస్తుంది. కేవలం జడ్పీటిసి భర్త ఓకె రెడ్డి మాటకే ఇన్‌ఛార్జి దద్దాల విలువిస్తూ వైసీపీ నాయకులను ఖాతరు చేయడం లేదని దద్దాల వ్యతిరేక వర్గం ఆరోపిస్తుంది. ఇలాంటి పరిస్థితులు ఉంటే స్థానిక సంస్థల్లో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఓకె రెడ్డి వ్యతిరేక వర్గం ఆరోపిస్తుంది.

**టీడీపీ సభ్యత్వ విషయమే నాకు తెలియదు**
**వైసీపీ గ్రామ అధ్యక్షుడు సూరా మాల్యాద్రి**

నేను నిజమైన వైసీపీ కార్యకర్తను..పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాను. కానీ టిడిపి నాయకులు ఎవరో ఫ్లెక్సీల్లోని నా ఫొటో తీసుసుని నాకు సభ్యత్వ కార్డు కొట్టి ఉంటారని అన్నారు. సభ్యత్వ కార్డు ఉన్న విషయమై తెలుసుకున్న నేను పూర్తి స్థాయిలో పరిశీలించగా పెద ఇర్లపాడుకు చెందిన చల్లా మాల్యాద్రి ఫోన్ నెంబర్‌తో నాకు టీడీపీ సభ్యత్వం ఇచ్చినట్లు ఉందన్నారు. టీడీపీ సభ్యత్వ వివరాల్లో నా ఫోన్ నెంబర్ గాని నా ఫోన్ నెంబర్‌కు ఓటిపి వచ్చిన పరిస్థితులు లేవన్నారు. టీడీపీ నాయకులు సభ్యత్వాలను ఎక్కువగా చూపుకునేందుకు నా ప్రమేయం లేకుండా సభ్యత్వం కొట్టారని సూరా మాల్యాద్రి ఆరోపించారు. టీడీపీ సభ్యత్వం ఉన్నట్లు నన్ను అభాసుపాలు చేస్తున్న వైసీపీ నాయకుని పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, అంతే గాక చల్లా మాల్యాద్రిని విచారించి సభ్యత్వ కార్డు ఎవరు కొట్టించారో తేల్చాలని పీసీపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మాల్యాద్రి వెలుగు ప్రతినిధికి తెలిపారు. ఇదిలా ఉండగా వైసీపీలోని వర్గ పోరు టీడీపీలో బోగస్ సభ్యత్వాల దుమారం రాజకీయ ప్రకం పనలు సృష్టించే పరిస్థితులకు వేదిక కానుంది.....!

## వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇళ్ల పట్టాలు, నిత్యావసర వస్తువుల అందజేత

కలెక్టరేట్‌లో ఘనంగా ఇళ్ల పట్టాలు,
25 కేజీల బియ్యం,
నిత్యావసర సరుకుల అందజేత
నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది
కలెక్టర్ ఎం విజయ సునీత

4



## అన్ని దానాల్లో కన్నా అక్షరదానం గొప్పది

కమ్మవారి సేవా సంఘం సామాజిక సేవలు అమోఘం
ఏపీ టెక్నాలజీ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ
ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో
పేద విద్యార్థులకు 35 లక్షల విలువచేసే
చెక్కులతో పాటు, ల్యాప్ ట్యాపులు బాహూకరణ




4

## భూ హక్కులకు భరోసా

### పారదర్శకంగా రీ సర్వే

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ

**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, సెప్టెంబర్ 6)**

ఆదివారం జరుగుమల్లి మండల కేంద్రంలో నిర్వహించిన "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వే తప్పుల తడకగా మారిందని, సరిహద్దుల వివాదాలతో అనేకమంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. రీ సర్వే పొలాలకు సంబంధించి తమ భూములకు తప్పుగా హద్దులు పడ్డాయని ప్రజలు తెచ్చిన ఫిర్యాదులపై మంత్రి తక్షణమే స్పందిస్తూ, గతంలో జరిగిన పొరపాట్లన్నింటినీ సరిదిద్ది లబ్ధిదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎలాంటి తప్పులకు తావులేకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేశామని, 2027 మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వేను పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని స్పష్టం చేశారు. రైతుల సౌకర్యార్థం ప్రతి నెలా 9వ తేదీలోపు అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పాసుపుస్తకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు.



4

## రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

అన్నదాతల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం
పాకలలో రైతుల హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో
రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి
డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 6)**

సింగరాయకొండ మండలం పాకల గ్రామంలో ఆదివారం నిర్వహించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు అధికారిక రాజముద్రతో కూడిన నూతన పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. రైతుల భూములకు సంబంధించిన పాసు పుస్తకాలపై నాటి ముఖ్యమంత్రి తన సొంత బొమ్మలు వేయించుకోవడం అత్యంత విచారకరమని, భూమిపై రైతులకు ఉన్న హక్కును పక్కనబెట్టి ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చారని ఆయన చెప్పారు. నేడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రైతులకు పూర్తి గౌరవం ఇస్తూ, ఎలాంటి వ్యక్తిగత ప్రచారాలు లేకుండా అధికారిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తోందని వెల్లడించారు. రైతు సంక్షేమానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివరాలను మంత్రి వివరించారు. ▶5లో

4



# భూ హక్కులకు భరోసా

## పారదర్శకంగా రీ సర్వే

పాసుపుస్తకాల పంపిణీకి సంబంధించిన ఖచ్చితమైన గణాంకాలను మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా మొత్తం 516 గ్రామాలు ఉండగా, అందులో 19 గ్రామాలు ముంపు మరియు పట్టణ ప్రాంత పరిధిలోకి వస్తాయని, మిగిలిన 497 గ్రామాలు రీ సర్వేకు అనుకూలంగా ఉన్నాయని వివరించారు. ఇప్పటికే జిల్లాలో 287 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని, మిగిలిన 210 గ్రామాల్లో సర్వే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గత ఆగస్టు మాసం నాటికి జిల్లా వ్యాప్తంగా 201 గ్రామాల్లో మొత్తం 94,676 పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన 294 గ్రామాలకు సంబంధించి 3,03,558 పాసుపుస్తకాలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని, సెప్టెంబరు 2026 నాటికి 23 గ్రామాల్లో 13,356 పుస్తకాలు, అక్టోబరులో 49 గ్రామాల్లో 37,894, నవంబరులో 43 గ్రామాల్లో 35,174, డిసెంబరులో 46 గ్రామాల్లో 52,660, జనవరి 2027 నాటికి 43 గ్రామాల్లో 52,624, ఫిబ్రవరిలో 47 గ్రామాల్లో 58,823 మరియు మార్చి 2027 నాటికి మిగిలిన 43 గ్రామాల్లో 51,107 పాసుపుస్తకాలను అందజేసి రీ సర్వే ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేస్తామని వివరించారు. అలాగే కొండేపి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆగస్టు మాసం నాటికి మొత్తం 18,020 పాసుపుస్తకాలను అందించినట్లు తెలిపారు. ఇందులో కొండేపి మండలంలో 2,999, మర్రిపూడిలో 831, పొన్నలూరులో 2,049, సింగరాయకొండలో 2,329, టాంగూటూరులో 5,645, మరియు జరుగుమల్లి మండలంలో 4,167 పాసుపుస్తకాలు పంపిణీ అయ్యాయని తెలిపారు. ఇక జరుగుమల్లి మండల పరిధిలోని తుమాడు (392), చిరికూరపాడు (606), కామేపల్లి అగ్రహారం (120), పి.ఎమ్.కండ్రిక (46), ఎన్.ఎమ్.వి.కండ్రిక (59), నందనవనం (764), పి.జి.కండ్రిక (148), ఎడ్లూరుపాడు (694), పైడిపాడు (252), పాలేటిపాడు (879), పి.ఎమ్.వి.కండ్రిక (139), ఐఎమ్వి కండ్రిక (68), జరుగుమల్లి (854), మరియు జె.జి.కండ్రిక (93) గ్రామాలలో కలిపి మొత్తం 5,114 పాసుపుస్తకాలను లబ్ధిదారులకు అందించినట్లు వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై మాట్లాడుతూ, గతంలో పాలకులు హద్దురాళ్లు మరియు పాసుపుస్తకాలపై తమ సొంత ఫోటోలు వేసుకుని ప్రచారం చేసుకున్నారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన భద్రమైన పాసుపుస్తకాలను ప్రజలకు అందిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో భూ హద్దులను ఎవరూ అక్రమంగా మార్చడానికి వీలులేకుండా బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా, పాసుపుస్తకాలలో ఏర్పాటు చేసిన అత్యాధునిక క్యూఆర్ కోడ్ టెక్నాలజీ ద్వారా ఒక స్కాన్ చేస్తే లబ్ధిదారుల వివరాలు, మరొక స్కాన్ చేస్తే భూమి యొక్క ఖచ్చితమైన లొకేషన్ తెలిసేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారంపై స్పందిస్తూ, గర్భ కండ్రిక భూముల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి దాదాపు 4,000 ఎకరాలకు విముక్తి కలిగించిందని మంత్రి తెలిపారు. అదేవిధంగా చుక్కల భూములు, గయాలు, జాయింట్ ఎల్‌పిఎం వంటి సమస్యల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, త్వరలోనే వీటన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసిందని గర్వంగా ప్రకటించారు. పాలేరు రిజర్వాయర్‌కు 0.6 ల నీటిని కేటాయించడమే కాకుండా,



123 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సంగమేశ్వరం ప్రాజెక్టును మంజూరు చేశామని, త్వరలోనే దీనికి సంబంధించిన నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్రంలో సంక్షేమ రంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తున్నామని తెలుపుతూ, అన్ని రకాల పింఛన్ల పెంపుతో పాటు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి వంటి పథకాల ద్వారా సమాజంలో ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలను తక్షణమే అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అధ్వానంగా ఉన్న రోడ్ల పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. డిజిటల్ పాలనలో భాగంగా 'మన మిత్ర' యాప్ ద్వారా 100కు పైగా ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను పారదర్శకంగా అందిస్తున్నామని, అలాగే 'డిజిలాకర్' ద్వారా లభించే సేవలపై ప్రజలందరూ అవగాహన పెంచుకుని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రవి, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇళ్ల పట్టాలు, నిత్యావసర వస్తువుల అందజేత

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 6)**

వెలిగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామైన సుంకేసుల గ్రామ నిర్వాసితులకు తోకపల్లి లేఔట్‌లో కేటాయించిన ఇళ్ల స్థలాలకు సంబంధించి పట్టాలు, నిత్యావసర సరుకులను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అందజేశారు. స్థానిక మార్కాపురం కలెక్టరేట్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబులతో కలిసి నిర్వాసిత కుటుంబాలకు ఇళ్ల పట్టాలతో పాటు, ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఉచిత నిత్యావసర వస్తువులు, చీర, గాజులు, పసుపు, కుంకుమలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లను త్యాగం చేసిన నిర్వాసితుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తోకపల్లి లేఔట్‌లో అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఆదర్శ నివాస ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని, నిర్వాసిత కుటుంబాలు త్వరితగతిన ఇళ్లను నిర్మించుకుని స్థిరపడాలని ఆకాంక్షించారు. నిర్వాసితులకు రావాల్సిన ప్రయోజనాలను సకాలంలో అందించేందుకు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి భవిష్యత్తుకు పూర్తి భరోసా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ వెంకటశివరామిరెడ్డి, సుంకేసుల గ్రామ నిర్వాసితులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కన్నా అక్షరదానం గొప్పది

















**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 6)**

అక్షర దానం కన్నా గొప్ప దానం మరొకటి ఉండదని, కమ్మ సామాజిక వర్గం లోని పేద విద్యార్థులకే కాకుండా ఇతర సామాజిక వర్గాల్లోని పేద విద్యార్థులకు ఆర్థిక సాయంతో పాటు ల్యాప్టాప్ లు బహుకరించటం గొప్ప కార్యక్రమం అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు బైపాస్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ హాల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు లాప్ ట్యాపులు పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మీడియా, సోషల్ మీడియాలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం చేస్తున్న అనేక బృహత్తర కార్యక్రమాలు తనని ఎంతో ఇన్స్పైర్ చేసిందని అన్నారు. కోటి రూపాయలకు పైగా పేద విద్యార్థులకు సహాయం చేయడం అంటే మామూలు విషయం కాదని అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ కాలికి బలపం కట్టుకొనిమరీ కమ్మ సామాజిక వర్గంలోని పెద్దలను కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా జరుపుతుండడం,వారికి అండగా నిలుస్తున్న సంఘ కార్యవర్గాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలియజేశారు. కమ్మవారి సేవా సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలలో తాను కూడా భాగస్వామిని అవుతానని ,నా వైపు నుండి ఆర్థిక సాయం ఎంతైనా ఇస్తానని ఆయన భరోసా ఇచ్చారు. వన్ కే డోనర్స్ క్లబ్ అనే కాన్సెప్ట్ గొప్పదని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ఈ సేవా కార్యక్రమాలు పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతాయని ఆశిస్తున్నామని తెలియజేశారు. ఎంతోమంది డోనర్స్ కార్యక్రమానికి స్పందించి సహాయం చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, సాయం పొందిన వారు భవిష్యత్తులో అభివృద్ధి చెంది ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని, ఈ సేవా యజ్ఞాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి ఎన్నారై వింగ్ ఆస్ట్రేలియా అధ్యక్షులు ఎనికపాటి వెంకటేష్,నూజివీడు సీడ్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ చింతమనేని ఏసుదాసు, ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఫౌండర్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, కోశాధికారి మందాడి రాఘవరావు, వన్ కే డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, రావుల పద్మజ, పోతినేని శ్రీనివాసరావు (పి.ఎస్.ఆర్), గోగినేని శ్రీనివాసరావు, కాట్రగడ్డ రఘుపతిరావు, వడ్డంపూడి సుజాత రావు, బొడ్డపాటి వెంకట్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి,తదితరులు పాల్గొన్నారు ఇరవై మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎనిమిది లక్షల ఆర్థిక సహాయంతో కూడిన చెక్కులు, సుమారు 27 లక్షల రూపాయల విలువచేసే 43 ల్యాప్టాప్ లను 43 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి సంధాన కర్తగా ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం సభ్యులు మండవ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కమ్మవారి సేవా సంఘం సభ్యులు వన్ కే డోనర్స్ నెంబర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ డే సందర్భంగా వాసవి ఒంగోలు సిటిజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటో జర్నలిస్ట్ ఉబ్బా అశోక్‌కి సన్మానం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు కెసి గుప్తా జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా ఒంగోలు సిటిజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు కొనసాగుతున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆరో రోజు వాసవి విద్యానిధిలో జర్నలిస్ట్ డే నిర్వహించారు. ఒంగోలు సిటిజన్స్ క్లబ్ అధ్యక్షుడు శిఖకొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ఫోటో జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న ఉబ్బా అశోక్ బాబును ఘనంగా సన్మానించారు. అలాగే రాధా రమణ గుప్త, ధనిశెట్టి రాములను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమానికి లా ఆఫీసర్ ఆర్‌సి అమర సత్యం, జడ్‌సీ దొరడ్ల శ్రీనివాసులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఒంగోలు సిటిజన్స్ క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ





ప్రకాశం జిల్లాలో మొత్తం 516 గ్రామాలు ఉండగా, అందులో సర్వేకు అనుకూలమైన 497 గ్రామాల్లో ఇప్పటికే 287 గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు. జిల్లాలో ఆగస్టు నెల వరకు 201 గ్రామాలకు సంబంధించి 94,676 పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశామని తెలియజేశారు. కొండపి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆగస్టు వరకు మొత్తం 16,876 పాసు పుస్తకాలు పంపిణీ చేయగా, ఒక్క సింగరాయకొండ మండలంలోనే 2,329 పుస్తకాలను అందించామన్నారు. ఇందులో భాగంగానే నేడు పాకల గ్రామంలో 1,547 మంది రైతులకు హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మిగిలిన గ్రామాల్లో కూడా నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం దశలవారీగా పంపిణీ ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం శ్రమిస్తోందని మంత్రి పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ. 20,000 చొప్పున పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం పండుగలా మారాలనే ఉద్దేశంతో సాగు సమయానికి కొరత లేకుండా నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు చేరుస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా రైతులపై సాగు భారం తగ్గించేందుకు సబ్సిడీ ధరలపై వ్యవసాయ యంత్ర పరికరాలతో పాటు అధునాతన సాంకేతికత కలిగిన డ్రోన్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఎల్ నినో ప్రభావంపై వ్యవసాయ అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాలను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. రైతుల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసిల్దార్ రాజేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# దొంగతనాలు అరికట్టాలంటే కచ్చితంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు బిగించుకోవాలి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**

ముక్తినూతలపాడు గ్రామంలో పూర్వపు విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు అన్నారు. నగర పరిధిలోని ముక్తినూతలపాడు గ్రామంలో పూర్వపు విద్యార్థులు 4 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దొంగతనాలు అనేవి అనేక రకాలుగా ఉంటాయని కానీ గతంలో మన ప్రాంతంలో వాళ్లు దొంగతనాలు పాల్పడే వారిని గుర్తించి షీట్ ఓపెన్ చేసే వాళ్ళమని ప్రస్తుత పరిస్థితుల్లో బీహార్, మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ దొంగతనాలకు పాల్పడుతూ ఉన్నారని వారిని గుర్తించటం చాలా కష్టంగా ఉంటుందని అందుకోసమే సీసీ కెమెరా ఏర్పాటు చేసుకుంటే సులభతరంగా నేరస్తుడిని గుర్తించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అందుకోసం ఈ గ్రామంలో అందరూ ఐక్యంగా ఉండి 21 సీసీ కెమెరాలు బిగించుకొని నేరాలు నియంత్రణ కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. నేరాలు జరిగిన తర్వాత కంటే నేరాలు జరగకముందే అరికట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.



టెక్నాలజీని అంది పుచ్చుకునే దానికోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక ద్రుష్టి పెట్టింది అని అందులో భాగంగానే ఈ సిసి కెమెరాలు ఏర్పాటు జరుగుతున్నాయని ఒంగోలు నగరానికి అనుసంధానంగా ఈ ముక్తినూతలపాడు గ్రామం ఉందని పోలీస్ కంట్రోల్ లో ఈ సీసీ కెమెరా ఉంటుందని తెలిపారు. ఎలాంటి నేరాలు అయిన అరికట్టానికి సులువు తరంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజల ప్రశాంతంగా ఉండాలంటే గంజాయిని అరికట్టాలని ఉద్దేశంతో ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి నియంత్రణకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం దొంగలు సీసీ కెమెరాలు బిగించినప్పటికీ అది రికార్డ్ స్టోరేజి అయ్యే దాన్ని తీసుకువెళ్లి పగలగొట్టి, వారు చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వాటిని కూడా సీక్రెట్ ప్రదేశాల్లో ఉంచాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. దొంగతనాలు నివారణకు ప్రత్యేక మార్గం సీసీ కెమెరాలోని ప్రతి ఇంటికి కూడా బిగించుకుంటే బాగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ నాయకత్వంలో కిమ్స్ ఆస్పత్రి నుంచి ముక్తినూతలపాడు రావడానికి సాగర్ కెనాల్పై డబల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని మూడో వారంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం చేపట్టబోతున్నామని అలాగే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కూడా జరగబోతున్నాయని అన్నారు. పూర్వపు విద్యార్థులు సోదరగుంట శ్రీధర్ వారు మిత్రబృందాన్ని డిఎస్పి, మరియు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బి. అశోక్, తేలపల్లి గాంధీ, గ్రామస్తులు పాల్గొన్నారు.






# లౌకిక కులాంతర వివాహ సంస్కృతిని కాపాడుకుందాం

**ప్రేమ వివాహలు చేసుకున్న వారి పై జరుగుతున్న పరువు హత్యలకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**మాతృక వర్కింగ్ ఎడిటర్ బి రమాసుందరి**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**

లౌకిక, కులాంతర వివాహ సంస్కృతిని కాపాడుకోవాలని హిందూ ఫాసిస్టు పాలకులు మద్దతుతో కొనసాగుతున్న కులాంతర,మతాంతర ప్రేమవివాహలు చేసుకున్న వారిపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, పరువు హత్యలకు వ్యతిరేకంగా విప్లవ కమ్యూనిస్టులతో పాటు దళిత, సామాజిక, లౌకిక ప్రగతిశీల, కులరహిత సమాజాన్ని కోరుకునే శక్తులు ఐక్యంగా పోరాడాలని మాతృక వర్కింగ్ ఎడిటర్ బి రమాసుందరి పిలుపునిచ్చారు. ఒంగోలు పట్టణంలోని సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్‌లో ప్రజా పందా ప్రచురణల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సిపిఐ (ఎంఎల్) డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి ఎస్ సాగర్ రాసిన "స్కై బ్లూ జీన్స్" పుస్తకావిష్కరణ జరిగింది. ఈ స్కైబ్లూ జీన్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ప్రజాపందా పత్రిక ఎడిటర్ చిట్టి పాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి బి రమాసుందరి మాట్లాడుతూ ఈ పుస్తకం పేరు పూర్వ నేపథ్యాన్ని వివరిస్తూ 2012లో తమిళనాడు రాష్ట్రంలో దళిత కులానికి చెందిన ఇలవర్షన్, బీసీ కులానికి చెందిన దివ్యల మధ్య ప్రేమ వివాహం జరిగిందని, ఈ సందర్భంగా దళిత యువకుడు ఇలవర్షను దివ్య సామాజిక వర్గానికి చెందిన వారు హత్య చేశారని, ఇలవర్షన్ వేసుకున్న వైట్ షర్టు, బ్లూ జీన్స్ ప్యాంటు ఆనాడు పెద్ద చర్చి నియాంశం అయింది "స్కై బ్లూ జీన్స్" ప్యాంట్లు వేసుకున్న దళిత యువకులు అగ్రకులాల యువతలను మోసం చేసి ప్రేమ నటించి వివాహం చేసుకుంటున్నారని పెద్ద ఎత్తున అగ్రకుల దులహంకారులు ప్రచారం చేశారని,

ఈ నేపథ్యంలోనే ఈ పుస్తకానికి "స్కై బ్లూ జీన్స్" పేరు సింబాలిక్‌గా రచయిత సి యస్ సాగర్ ఆ పేరు పెట్టారని వివరించారు. కులం, మతం, పితృస్వామ్యం ప్రాతిపదిక నేడు కులాంతర వివాహం చేసుకున్న వారిని కులో న్మా దులు పరువు హత్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఈ సభలో బహుజన రచయితల వేదిక నాయకులు నూకతోటి రవికుమార్, సంయుక్త కిసాన్ మోర్చా(యస్‌కేయం) జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు, ప్రముఖ రచయితలు బద్దిపూడి జయరావు, కత్తి కళ్యాణ్, పుస్తక రచయిత సీఎస్ సాగర్, తదితరులు మాట్లాడారు.

# కమ్మ పేద విద్యార్థులకే కాదు అని కులాల పేద విద్యార్థులకి అండగా కమ్మ వారి సేవా సంఘం

**సేవా కార్యక్రమాలు అభినందనీయం**

**పోతినేని శ్రీనివాసరావు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)**



పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి అండగా నిలవడంతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా ఫీజుల చెల్లింపు, ల్యాప్‌టాప్‌ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని కమ్మ వారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ ఆధ్వర్యంలో కమ్మవారి సేవా సంఘం లక్ష్యంగా పెట్టుకుందని 1 కే డోనర్ సభ్యులు పోతినేని శ్రీనివాసరావు తెలిపారు. పేద విద్యార్థులకు సహాయం అందించే కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులకు, కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అతిథులు, సభ్యులు సంఘం కార్యక్రమాల నిర్వహణలో కనిపిస్తున్న క్రమశిక్షణ, సేవాభావాన్ని అభినందించారని పేర్కొన్నారు. కుల, మతాలకు అతీతంగా పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, ల్యాప్‌టాప్‌లు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరింత మంది పేద విద్యార్థులకు సహాయం అందించేలా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం చూసిన తర్వాత ఒక వ్యక్తి త్వరలో 100 మందిని 1కే డోనర్ సభ్యత్వాలు త్వరలో అందిస్తానంటం చాలా సంతోషంగా ఉందని అన్నారు మరోసారి పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి అధ్యక్షులు మండవ మురళీకృష్ణ ఆధ్వర్యంలో మరింత మందికి మరింత ప్రయోజనం కల్పిస్తామని పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్) అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన కమ్మవారి సేవా సంఘం నాయకులు, 1కే డోనర్ సభ్యులు, కమ్మ సేవా సంఘం ప్రతినిధులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# దివ్యతేజ మృతి ఘటన పై ఐజీ విచారణ జరపాలి

**రేణంగివరం ఎస్ఐ, సిబ్బంది పై హత్య కేసు నమోదు చేయాలి**

**దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్**




**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 6)**

బల్లి దివ్యతేజ మృతి, మృతదేహం తరలింపు ఘటనపై గుంటూరు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి స్వయంగా విచారణ జరపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం వివిధ సంఘాల నాయకులతో కలిసి కొండమంజులూరు చప్ట ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం జె పంగులూరు పోలీస్‌స్టేషన్ వద్ద మాట్లాడుతూ దివ్యతేజను సెల్‌ఫోన్ దొంగతనం ఆరోపణల పై రేణంగివరం ఎస్ఐ విచారించిన అనంతరం మృతి చెందాడని, అయితే ఈ ఘటన పై పోలీసులు స్పష్టమైన వివరాలు వెల్లడించలేదని ఆరోపించారు. దివ్యతేజ బంధువులు హైకోర్టును ఆశ్రయించిన అనంతరం కొండమంజులూరు చప్ట వద్ద మృతదేహం లభించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. గంజాయి అక్రమ రవాణా కేసులో పోలీసు అధికారులపై చర్యలు తీసుకున్న తరహాలోనే దివ్యతేజ మృతి ఘటనలోనూ బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రేణంగివరం ఎస్సై, సంబంధిత సిబ్బందిపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గంజాయి కేసులో పోలీసుల తీరుపై దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చెప్పిన వివరాలు వాస్తవాలకు భిన్నంగా ఉన్నాయని నీలం ఆరోపించారు. పోలీస్‌స్టేషన్‌లో దివ్యతేజ మృతి వంటి తీవ్రమైన ఆరోపణలు రావడం ఆందోళనకరమని, ఈ ఘటనపై పారదర్శకంగా దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దారా అంజయ్య, కాకుమాను రవి, దేవరపల్లి గోపి, ఎర్రమల శ్రీను, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ముఖాల్లో చిరునవ్వులు నింపిన పెద్దన్న మన చంద్రన్న

**యాగంటి మల్లికార్జున రావు**

**12వ పీఆర్సీ ఏర్పాటు, రెండు డీఏల ప్రకటన, ఉద్యోగులకు చారిత్రాత్మక శుభవార్త**

**పెండింగ్‌లకు ఫుల్‌స్టాప్. ఉద్యోగుల సంక్షేమానికి గ్రీన్ సిగ్నల్**

**మాటలు కాదు.. చేతలు**

**హామీలు కాదు.. అమలు**

**ఇదే చంద్రబాబు మార్క్ పాలన**

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 6)**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి శుభవార్త అందించారని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. 12వ పీఆర్సీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడంతో పాటు రెండు డీఏలను ప్రకటించడం ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉన్న చిత్తశుద్ధి, నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని యాగంటి మల్లికార్జున రావు విమర్శించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులను వారి అసలు విధులకు సంబంధం లేని పనులకు వినియోగించడం, అవమానకర పరిస్థితుల్లో పనిచేయాల్సిన పరిస్థితులు రావడం ఉద్యోగ వర్గాలను తీవ్రంగా బాధించిందని అన్నారు."ఉద్యోగుల గౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం.. వారిని ఇబ్బందులకు గురిచేసే పరిస్థితులు గతంలో చూశాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాల్సిన పాలన.. వారిని ఆందోళనకు గురిచేసిన రోజులు కూడా ఉన్నాయి" అని ఆయన అన్నారు.2019--2024 మధ్య ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొని ఉండేదని ఆయన పేర్కొన్నారు. నెల మొదటి తేదీ వచ్చినా జీతం పడుతుందా లేదా అనే ఆందోళనతో ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు.

ఒకటో తేదీ జీతం.. ఉద్యోగ కుటుంబాల్లో భరోసా

అయితే 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్యోగుల విషయంలో స్పష్టమైన మార్పును తీసుకొచ్చారని యాగంటి మల్లికార్జునరావు తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు అందేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఉద్యోగ కుటుంబాల్లో భరోసా, ఆనందం నింపారని కొనియాడారు."జీతం ఎప్పుడు పడుతుందో అని ఎదురుచూసే పరిస్థితి నుంచి.. ఒకటో తేదీ జీతం వస్తుందనే నమ్మకాన్ని ఉద్యోగుల్లో కల్పించిన నాయకుడు చంద్రబాబు " అని ఆయన అన్నారు.

12వ పీఆర్సీ, రెండు డీఏలు

ఉద్యోగుల సంక్షేమానికి చారిత్రాత్మక నిర్ణయం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించకుండా 12వ పీఆర్సీ ఏర్పాటు, రెండు డీఏల ప్రకటన వంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టికి నిదర్శనమని యాగంటి మల్లికార్జున రావు పేర్కొన్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం కోసం ముందుకు రావడం చంద్రబాబు ఉద్యోగుల పట్ల ఉన్న ప్రేమకు, బాధ్యతకు నిదర్శనమన్నారు. "ఉద్యోగుల ఆనందమే ప్రభుత్వ ఆనందం అన్న భావనతో చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటున్నారు!". ఉద్యోగులు ప్రభుత్వ వ్యవస్థకు వెన్నెముక అని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తున్నారని అన్నారు. హామీలు ఇచ్చి మరిచిపోయే నాయకత్వం ఒకటైతే..ఇచ్చిన మాటను నిలబెట్టి ఉద్యోగుల జీవితాల్లో భరోసా నింపే నాయకత్వం చంద్రబాబుదని యాగంటి మల్లికార్జున రావు స్పష్టం చేశారు.

ఉద్యోగులారా.. ఇది మీ ప్రభుత్వం.. మీ సొంత ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ కూటమి ప్రభుత్వాన్ని తమ సొంత ప్రభుత్వంగా భావించాలని యాగంటి మల్లికార్జున రావు పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, వారి సంక్షేమం కోసం, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. "చంద్రబాబు నాయకత్వంలో నడుస్తున్న ఈ ప్రభుత్వం ఉద్యోగులకు చేదోడు-వాదోడుగా ఉంటుంది. మీ కష్టాల్లో మీ వెంట నిలుస్తుంది. మీ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటుంది" అని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

అభివృద్ధి ఒకవైపు.. సంక్షేమం మరోవైపు.. ఇదే చంద్రబాబు పాలన

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అదే సమయంలో ఉద్యోగులు, రైతులు, మహిళలు, యువత, పేదలు సహా అన్ని వర్గాల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు ని యాగంటి మల్లికార్జున రావు పేర్కొన్నారు. 12వ పీఆర్సీ ఏర్పాటు, రెండు డీఏల ప్రకటన ఉద్యోగులపై కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని



అన్నారు. మాటలు కాదు... చేతలు, హామీలు కాదు... అమలు, పెండింగ్‌లు కాదు... పరిష్కారాలు, ఆందోళన కాదు... ఆనందం, ఇదే ఉద్యోగుల పెద్దన్న చంద్రన్న మార్క్ పాలన అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్ర అధ్యాపకురాలికి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 6)
టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కందుకూరుకు చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కెవి పద్మావతికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక అవార్డు రావడం తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం రవికుమార్ తెలియజేశారు. డాక్టర్ పద్మావతి గత ఐదు సంవత్సరాలుగా మన కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారని, కళాశాల విద్యాశాఖ విభాగంలో ఆమె ఈ అవార్డుకు ఎంపికయ్యారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారని ఆయన తెలిపారు. పద్మావతి తన 30 సంవత్సరాల సుదీర్ఘ బోధనానుభవంతో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారని, రసాయన శాస్త్రంలో పలు పరిశోధనా పత్రాలను ప్రతిష్టాత్మక జర్నల్స్ లో ప్రచురించారని, ప్రస్తుతం పలువురు పరిశోధక విద్యార్థులకు పి హెచ్‌డి పర్యవేక్షకురాలిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కోఆర్డినేటర్‌గా, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం, ఒంగోలు వారి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా సేవలందించారని, స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మియావాకి ఫారెస్ట్ ప్రాజెక్టులో మొక్కలు నాటే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ అవార్డు రావడం కళాశాలకు గర్వకారణమని, డా. పద్మావతి గారిని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### యువతకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ అవగాహన




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 6)
కనిగిరి పట్టణంలోని ఎం.ఎస్.ఎం. డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఐదవ ఆదివారం యువతకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల పై గుడ్ హెల్ప్ ఫౌండేషన్, మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ, ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధి మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలను వివరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. ప్రతి యువకుడు డ్రగ్స్‌కు దూరంగా ఉండి, మరో పదిమందిని చైతన్యవంతం చేస్తే నషా ముక్త్ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు.దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని, "డ్రగ్స్ వద్దు-అభివృద్ధి వైపు అడుగులు" అనే నినాదంతో యువత ముందుకు సాగాలని మంద్రు రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ నెస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 6)
కందుకూరు పట్టణంలోని విక్కిరాలపేట రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన రాయల్ జిమ్ ఫిట్ నెస్ సెంటర్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఆహారం, జీవనశైలి పూర్తిగా మారిపోయిన ప్రస్తుత కాలంలో, ప్రతి ఒక్కరూ వ్యాయామానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని నాగేశ్వరరావు అన్నారు. నిర్వాహకులు సయ్యద్ మహఫూజ్ అలీ, గౌస్ బాషా లను అభినందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేని సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, పలువురు నాయకులు పాల్గొన్నారు.





# నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 6)
గత శుక్రవారం పొదిలిలోని 3వ వార్డు ఓబులశెట్టి వారి వీధిలోని డీప్ బోర్ రిపేర్‌కు వచ్చిన విషయం గురించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ తీసుకెళ్ళారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి డీప్ బోర్ మర్మతులు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదివారం సెలవ రోజు అయినప్పటికీ నగర పంచాయతీ కమిషనర్ రామ్మోహన్‌రావు ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 9 గంటలకు బోర్ రిపేర్ కొరకు సిబ్బంది ద్వారా చర్యలు తీసుకోడం జరిగింది. దీంతో ఆ ప్రాంత వాసులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్ర నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 6)
విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధి, సంక్షేమానికి ఉపయోగపడే విధంగా గతంలో కేటాయించిన స్థలంలో ఆరామ క్షేత్రాన్ని నిర్మించాలని కోరుతూ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ప్రసాద్ తదితర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఎమ్మెల్యేను కలిసి ఆరామ క్షేత్రం నిర్మాణం ఆవశ్యకతను వివరించారు. గతంలో ఆరామ క్షేత్రం కోసం స్థలం కేటాయించడం జరిగిందని, కేటాయించిన అదే స్థలంలో నిర్మాణ పనులు చేపట్టి విశ్వబ్రాహ్మణ సమాజానికి అందుబాటులోకి తీసుకురావాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అద్దె ఇళ్లలో నివసిస్తూ, సొంత ఇళ్లు లేని విశ్వబ్రాహ్మణ కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందిన సందర్భంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సొంత ఇల్లు లేని కుటుంబాల్లో మరణం సంభవించినప్పుడు మృతదేహాన్ని ఇంట్లో ఉంచేందుకు ఇంటి యజమానులు అంగీకరించకపోవడంతో, మృతదేహాన్ని ఆరామ క్షేత్రానికి తరలించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. అయితే ప్రస్తుతం సరైన ఆరామ క్షేత్రం లేకపోవడంతో ఆయా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అదేవిధంగా మరణానంతరం నిర్వహించాల్సిన దశదినకర్మ తదితర కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు కూడా సరైన వసతి లేక కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆరామ క్షేత్రం నిర్మాణం పూర్తయితే మృతదేహాన్ని ఉంచేందుకు, దశదినకర్మ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రత్యేక వసతి అందుబాటులోకి వస్తుందని, ముఖ్యంగా అద్దె ఇళ్లలో నివసించే నిరుపేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అందించిన వినతిపత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారు. ఆరామ క్షేత్రం నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గతంలో కేటాయించిన స్థలంలో నిర్మాణం చేపట్టే అంశంపై సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమానికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరామ క్షేత్రం నిర్మాణానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంపై విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను అర్థం చేసుకుని, కేటాయించిన స్థలంలో ఆరామ క్షేత్రం నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ప్రసాద్, సుధా, కొండలరావు, రమేష్, రాజేశ్వరచారి, తదితర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# భీమవరం జడ్పీ హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 6)
తామే ఉపాధ్యాయులై పాఠశాలను నిర్వహించి,ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన భీమవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు గౌరవనీయులు జడ్‌పిహెచ్ఎస్ భీమవరం ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి పాఠశాలను నిర్వహించడమే కాక, ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా గతంలో ఈ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేసి, గత నెలలో పదవీ విరమణ చేసిన పిడి శంకర్రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముందుగా పిడి శంకర్ రావు గారి సేవలకు గట్టిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారిని ఘనంగా సత్కరించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పిడి శంకర్రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు, ఉపాధ్యాయ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. అనంతరం పాఠశాలకు వాలీబాల్‌ను, స్పోర్ట్స్ విద్యార్థులకు టీ షర్ట్స్‌ను బహుకరించారు. అనంతరం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా బహుమతులతో సన్మానించి, వారి వద్ద నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నైన్త్ క్లాస్ విద్యార్థులు ఉపాధ్యాయులే ఈ దేశ భవిష్యత్తు రూపకర్తలని ప్రదర్శించిన స్కిట్ అందరిని ఆకర్షించింది. మీ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేకమైన భోజనం, స్వీట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరావు, అంకయ్య, శ్రీధర్, మస్తాన్‌వలి, చిట్టిబాబు, హేమలత, అమూల్య, సిబ్బంది పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కరరావు పర్యవేక్షించారు.







# విద్యాసంస్థల్లో పచ్చదనం పెంపొందించి పర్యావరణ హిత క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలి

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

### సింగరాయకొండ బిఆర్ అంబేడ్కర్ గురుకులంలో 'అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్' ప్రారంభం

### నెట్ జీరో హెల్త్ క్యాంపస్ ప్రాజెక్ట్‌లో భాగంగా అనంత అరణ్య మోడల్ ప్లాంటేషన్



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 6)**

ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థలను నిత్యం పచ్చదనంతో శోభిల్లేలా చేస్తూ, విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన మరియు పర్యావరణ హితమైన వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గౌరవ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఆదివారం సింగరాయకొండ మండలం, సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నెట్ జీరో హెల్త్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన "అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ (అనంత అరణ్య మోడల్)" నాటడం కార్యక్రమాన్ని మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ పాఠశాలలు కేవలం చదువు చెప్పే కేంద్రాలుగానే కాకుండా, విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడే పచ్చని నిలయాలుగా మారాలన్నారు.. 'నెట్ జీరో హెల్త్ క్యాంపస్' విధానం ద్వారా ప్రతి గురుకులాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన చెప్పారు. అతి తక్కువ స్థలంలో, తక్కువ సమయంలోనే దట్టమైన అడవిని తలపించేలా రూపుదిద్దుకునే ఈ 'అనంత అరణ్య మోడల్ (అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్)' ద్వారా క్యాంపస్‌లో ఆక్సిజన్ స్థాయిలు పెరిగి విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి లభిస్తుంది మంత్రి అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా విద్యార్థులు, ఉపాధ్యాయులు తీసుకోవాలని ,చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణపై పిల్లల్లో అవగాహన పెంచినప్పుడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారన్నారు. గురుకుల విద్యాలయాలలో మౌలిక వసతులతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందిని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, డ్వామా పీడీ జోసెఫ్, తహసీల్దార్ రాజేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.







# నూతన దంపతులకు ఆశీర్వచనాలు







**(షణ్ముఖ వెలుగు, గుడ్లూరు, సెప్టంబర్ 6)**

మండలంలోని రావూరు గ్రామంలో పొంతగాని బ్రహ్మయ్య, కొండమ్మ దంపతుల కుమారుడు శివకుమార్, సంజన వివాహం అయిన సందర్భంగా ఆదివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వరుడి ఇంటికివెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ టిడిపి నాయకులు గొల్లపోతు హరిప్రసాద్ , తదితరులు ఉన్నారు.

# టిడ్కో ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 6)**

కనిగిరి మండలం చాకిరాల వద్ద నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో ఎమ్మెల్యే ఉగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. టిడ్కో పనులను త్వరితగతిన, అత్యంత నాణ్యవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన టిడ్కో గృహసముదాయాలు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ద్వారా మాత్రమే లబ్ధిదారులకు అందించడం జరుతుందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పనులు త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఉగ్ర వెంట హనుమంతునిపాడు టీడీపీ నాయకులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, జి సుబ్రహ్మణ్యం, ఇతర నాయకులు ఉన్నారు.







# భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉంది

## బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 6)**

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉందని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ అన్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంలోని నెహ్రూ బజార్ లో గల షిరిడి సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు మార్కాపురం జిల్లా బిజెపి అధ్యక్షులు పివి కృష్ణారావు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ హాజరై మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని అదేవిధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకొని అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు తలపెట్టామని ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు సాదినేని యామిని శర్మ. బిజెపి కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం బిజెపి చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ఇన్చార్జ్ కొక్కెర శ్రీనివాస్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి, మాజీ జిల్లా అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, ప్రసాదు, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ అభిలాష్ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com